# కల్లుగీత కార్మికుల ఉపాధి కాపాడాలి



- గౌడ కుటుంబాలను బహిష్కరించిన చేసిన వీడీసీలపై చర్య తీసుకోవాలి
- కేజికేఎస్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్ డిమాండ్

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 11 (సిరి న్యూస్):** నిజాంబాద్ జిల్లా ఆర్మూర్ మండలం పిప్రీ లో మంగళవారం నాడు గౌడ సోదరులు తమ వృత్తి చేసుకునే కల్లు సీసా ధర మూడు రూపాయలు పెంచినందుకు. 54 గౌడ కుటుంబాలను ఇలాంటి చట్టబద్ధతలేని అక్రమంగా ఉన్న గ్రామ అభివృద్ధి కమిటీ వీడిసి వాళ్లు గ్రామ బహిష్కరణ చేయడాన్ని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం తీవ్రంగా ఖండిస్తున్నాము అని రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్ అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర ధరలతో అక్రమ మద్యం బెల్టు షాపులతోకల్లు అమ్మకాలు లేకపోవడంతో, ప్రతి సంవత్సరం విలేజ్ అభివృద్ధి కమిటీకి 10 లక్షలు చెల్లించడం. తో కష్టమవుతుండడంతో12 కల్లు సీసా3 మూడు రూపాయలు అదనంగా పెంచడం జరిగిందనిఅన్నారు. ఇతర ఇలాంటి వస్తువులు పెరిగిన వాటి గురించి మాట్లాడని వీడీసీలు కేవలం గౌడ కులస్తులను గ్రామ బహిష్కరణ చేయడం ఏమిటి. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిజాంబాద్ జిల్లాలో అక్రమంగా చట్టబద్ధతలేని వీడీసీలపై చర్య తీసుకోవాలని , వీడీసీ నాయకులపై కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గౌడ సోదరులకు రక్షణ కల్పించి కల్లుగీత కార్మికులకు ఉపాధిని కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# చిట్టిబాబు చైర్మన్ కావాలి!

- ఆశగా ఎదురుచూస్తున్న కార్యకర్తలు
- ఆపదలో ఆపద్బాంధవుడు
- రాత్రి, పగలనకుండా ప్రజల కష్టాలు చూసేవాడు
- నమ్ముకున్న వాళ్లకు వెన్నంటి తోడుంటాడు
- మాజీ కౌన్సిలర్ చిట్టిబాబును మున్సిపల్ చైర్మన్‌గా చూడాలి
- అక్క చెల్లెలు, అన్నా తమ్ముల కోరిక



**ఆందోల్ సెప్టెంబర్ 11 (సిరిన్యూస్) :** ఆందోల్ నియోజకవర్గం జోగిపేటలో ప్రజలకు ఎలాంటి కష్టాలు వచ్చిన ముందుండే నాయకుడు ఆపద్బాంధవుడు చిట్టిబాబు అని జోగిపేట్ యువకులు అన్నారు. అన్న అంటే చాలు, నేనున్నాను అంటాడు, అక్క చెల్లెమ్మలకు, తొడబుట్టొని తమ్ముడిలా అండగా ఉంటానంటాడు. ఇలాంటి కష్టం వచ్చిన ప్రజల ముందు ఉండి కష్టసుఖాలలో ఆదుకునే నాయకుడు చిట్టిబాబు అని అన్నారు. అలాంటి నాయకుడిని అందోల్ జోగిపేట మున్సిపాలిటీ చైర్మన్గా చిట్టిబాబు పదవి ఉంటే ఇంకా ఎంతో అభివృద్ధి అవుతుందని రాబోయే ఎలక్షన్లలో చిట్టిబాబు చైర్మన్ కావాలన్నదే ప్రజల ఆకాశాన్ని వాళ్ళ అన్నారు.

# పాఠశాలలోని సమస్యలను పరిష్కరించాలి

- ఈ పాఠశాల చినుకు పడితే చిత్తడే
- నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షుడు మొహీద్ పటేల్

**నారాయణఖేడ్ సెప్టెంబర్ 11 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ పట్టణంలోని రాయిపల్లి రోడ్ మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాల చినుకు పడితే చాలు నడవడానికి కూడా రాణి పరిస్థితి ఏర్పడుతోందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. గోడలన్నీ నాసుభారి చూడడానికి అసహ్యంగా ఏర్పడిందని విద్యార్థులు వాపోయారు. ఇది తెలుసుకున్న నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షుడు, న్యాయవాది మొహీద్ పటేల్ గురువారం పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. పాఠశాల తరగతి గదుల్లో వర్షపు నీరు చేరడంతో విద్యార్థులకు తరచూ సెలవులు ఇవ్వాల్సి వస్తోందని ఆయన అన్నారు. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలను తక్షణమే ఖేడ్ ఎమ్మెల్యే, ఎంపీ, సబ్ కలెక్టర్‌తో పాటు విద్యాశాఖ, ఈ సమస్యలను పరిష్కరించి, అవసరమైన సౌకర్యాలను కల్పించడంతో పాటు, వర్షపు నీరు పాఠశాలలోకి రాకుండా తగిన చర్యలు



తీసుకోవాలని మొహీద్ పటేల్ విజ్ఞప్తి చేశారు.

# మల్లికార్జున స్వామి ఆలయం హుండీ లెక్కింపు



**అమీన్ పూర్, సెప్టెంబర్ 11 (సిరిన్యూస్) :** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి ఆలయ హుండీ లెక్కింపు జిల్లా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రంగారావు సమక్షంలో, ఆలయ ఈవో శశిధర్ గుప్తా, చైర్మన్ బైంసా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో 193 రోజుల తర్వాత ఆలయంలో జరిగిన హుండీ లెక్కింపులో 10,25,254/-రూపాయల ఆదాయం వచ్చింది అని తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఈ స్వామివారి ఆలయంలో ప్రతి సంవత్సరం మూడు సార్లు హుండీ లెక్కింపు జరుగుతుందని, శివరాత్రి పండుగ హుండీ లెక్కింపు తర్వాత నుండి ఇప్పటి వరకు వచ్చిన ఆదాయాన్ని మొత్తం ఆలయ బ్యాంకు ఖాతాలో జమ చేసి ఆలయ అభివృద్ధికి ఉపయోగిస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, దండు రమేష్ కుమార్, ఎల్లయ్య, మల్లేష్, దీపక్ గౌడ్, తో పాటు దేవాదాయశాఖ అధికారులు, శంకర్, పోలీసు అధికారులు, సేవాసమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థికి చికిత్సకు రూ. 10 లక్షల ఆర్థిక సహాయం

- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 10 (సిరి న్యూస్) :** కంటి చూపు పోయిన విద్యార్థికి తిరిగి చూపు వచ్చేందుకు ట్రీట్ మెంట్ కోసం 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం జగ్గారెడ్డి దంపతులు అందజేశారు. చికిత్స విజయవంతంగా పూర్తయి కంటి చూపు రావాలని జగ్గారెడ్డి దంపతులు ఆకాక్షించారు. విద్యార్థి కుటుంబ సభ్యులకు భరోసా నింపి, అ ధైర్య పడద్దని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి నిరుపేద దయనీయ స్థితిలో ఉన్న పేషెంట్ల గురించి సీఎం రేవంత్ రెడ్డి, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా దృష్టికి తీసుకెళ్లి.. వైద్య సహాయం అందేలా భవిష్యత్ లో చూస్తానన్న జగ్గారెడ్డి వారికి తెలియజేశారు.



# అంగన్వాడీ కేంద్రంలో నాసిరకం ఆహారం



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 11 (సిరి న్యూస్) :** అంగన్వాడీ సెంటర్లలో పిల్లలకు, బాలింతలకు క్వాలిటీ ఫుడ్ అందజేస్తున్నామని ఆఫీసర్లు చెబుతున్నారు. కానీ క్షేత్ర స్థాయిలో మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి. కుళ్ళిన కోడిగుడ్లు, నాణ్యత సరిగా లేని ఆహార పదార్థాలను వంటలకు వాడుతుండటంతో చిన్నారులు అవస్థతకు గురవుతున్నారు. క్వాలిటీ ఆహారాన్ని ఇవ్వాలని ఆఫీసర్లు చెబుతున్న అంగన్వాడి సెంటర్ల నిర్వాహకులు మాత్రం పట్టించుకోవడం లేదని కాసాల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హత్నూర మండలం కాసాల గ్రామంలో కుళ్లిపోయిన కోడిగుడ్లు, సరిగా ఉడకని గుడ్లు అంగన్వాడి సెంటర్ లో నాసిరకం ఫుడ్ అందజేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సరఫరా చేసే పౌష్టికాహారాన్ని ఇవ్వకుండా, క్వాలిటీ లేని సరుకులను తెచ్చి చిన్నారులకు పెడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిన్న పిల్లలకు ఇచ్చే ఆహార కల్తీ అవ్వడం వల్ల తొందరగా ఇన్ఫెక్షన్ జరుగుతుంది ఒక్కొక్క సారి ప్రాణాలు కూడా పోయే ప్రమాదం ఉంటది కావున అంగన్వాడీ కేంద్రాలు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. గ్రామంలో మూడు సెంటర్లు ఉన్నాయి. అందరు కూడా ఎక్కువ రోజులు నిల్వవుంచకుండా రోజు ఆహార పదార్థాలను ఎప్పటికప్పుడు ఒకటికి రెండు సార్లు చెక్ చేసి అందచేయండి. నాణ్యమైన ఆహార పదార్థాలను అందజేసి చిన్నారుల ఆరోగ్యాలను కాపాడాలని గ్రామస్తులు కోరారు.

# నిమ్జ్ ప్రాంతాన్ని సందర్శించిన కలెక్టర్ ప్రావిణ్య



**ఝరాసంగం సెప్టెంబర్ 11( సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ఝరాసంగం, నాల్కల్ మండలాలలో ఏర్పాటు చేయనున్న జాతీయ పెట్టుబడుల ఉత్పాదక మండలి (నిమ్జ్) ప్రాంతాన్ని గురువారం టీజీఐఐసి ఎండి విష్ణువర్ధన్ రెడ్డి,సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య సందర్శించారు. భూ సేకరణకు సంబంధించి పలు అంశాలను చర్చించారు. ప్రాజెక్టు కింద ఉన్న భూములలో కోర్టు కేసులు, సేకరించిన భూములకు కంచ ఏర్పాటు చేయని సంబంధిత అధికారులకు ఆదేశించారు.భూ వివాదాలకు సంబంధించిన కేసులు ఉన్నట్లయితే వాటిని వెంటనే పరిష్కరించి పరిహారం చెల్లించాలన్నారు. కంపెనీలకు ఇప్పటికే కేటాయించిన భూములలో మౌలిక వసతుల ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. వారి వెంట అడిషనల్ కలెక్టర్ మాధురి, టీజీఐఐసి జోనల్ మేనేజర్, తదితరులు ఉన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.